## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం


జాతీయ తెలుగు దిన పత్రిక




Dasari Madhusudan — Chief Editor & CHAIRMAN


PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | గురువారం 5 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# పట్టు కోసం పోరు




అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థుల ప్రచారం

జీహెచ్ఎంసీ శివారు మున్సిపల్ ఎన్నికలపై పార్టీల దృష్టి

గెలుపే లక్ష్యంగా నేతల వ్యూహ ప్రతివ్యూహాలు

మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలు ఎన్నికలు




## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

- ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే
- దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది
- ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ

## కాంగ్రెస్ కార్యకర్తలు
# ధైర్యంగా ఉండండి



- అందరికీ సంక్షేమ పథకాలు
- కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం
- మిర్యాలగూడ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్

గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మీ జాతికి పిత కావచ్చు ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. - మిగతా3లో




## క్యాన్సర్ మరణశాసనం కాదు
## శరీరం చెప్పే మాట వినాలి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం
- కిమ్స్ ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి

హైదరాబాద్

"క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలువుతుందన్నారు" పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. - మిగతా3లో




## ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

- ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డోక్లాం వివాదం సమయంలో మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఆరోపణలు
- ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయి
- "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ

- ఇండియా-యూఎస్ డీల్‌లో సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతాయ్
- మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియాలను ప్రమోట్ చేయడానికి వీలు కల్పిస్తుంది కూడా



# బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

- సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన
- మహబూబ్‌నగర్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరు
- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని తెలిపారు. కొన్ని వర్గాలను సంతృప్తపరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. - మిగతా3లో

## బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు

- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ
- ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి



# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సామాజిక న్యాయ దినోత్సవం- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్**

**హనుమకొండ రన్ న్యూస్** హనుమకొండ: ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం( ధర్మసాగర్ )లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.






వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు లో 36వ డివిజన్లోని ఈద్గాలో తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు



**వరంగల్ తూర్పు రన్ న్యూస్** కొండ సురేఖ మురళీధర్ రావు ఆధ్వర్యంలో డివిజన్లోని ఈద్గాకు 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు మంత్రివర్యులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది కావున వారికి 36వ డివిజన్ లోని ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ మీ యొక్క శ్రేయోభిలాషి ఎండి చాంద్ పాషా మాజీ జిడబ్ల్యుఎంసీ కోఆప్షన్ సభ్యులు

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్ రన్ న్యూస్** మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమా డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనపు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు

## రేగా కాంతారావు పై అనుచిత వ్యాఖ్యలు సరికావు.

**బూర్గంపాడు ఫిబ్రవరి 4 రన్ న్యూస్ ప్రతినిధి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసమేనా అంటూ సారపాక టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను అన్నారు.సారపాక లో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ర నేతల ఆదేశాల మేరకు సామరస్యంగా నిరసన చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ వారు కావాలని పటిగించారని, ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని అనవసరమైన విమర్శలు చేస్తే ఊరుకోమంటూ హెచ్చరికలు జారీ చేశారు.

## మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ ప్రచారంలో దూసుకెళ్తున్న స్థానిక బిఆర్ఎస్ అభ్యర్థి కర్క పద్మజ



**రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి 4(రన్ న్యూస్)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ నుండి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) తరపున పోటీ చేస్తున్న కర్క పద్మజ (సుజాత) స్థానిక అభ్యర్థిని గెలిపించుకుంటామని 55వ డివిజన్ ప్రజలు స్పష్టంగా తెలియజేశారు. స్థానిక డివిజన్లో వలసవాదులకు అవకాశం లేకుండా, ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన స్థానిక అభ్యర్థినే గెలిపించుకోవాలన్న సంకల్పంతో ప్రజలు ఏకమవుతున్నారు. మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, రోడ్లు, త్రాగునీటి సమస్యలు వంటి స్థానిక సమస్యలపై పట్టు ఉన్న నాయకత్వం అవసరమని డివిజన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తిలక్ నగర్ 55వ డివిజన్లో కర్క పద్మజ (సుజాత) గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతును తెలిపారు. 55వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక అభ్యర్థిగా కర్క పద్మజ (సుజాత) గెలిపించుకోవడమే తమ లక్ష్యమని డివిజన్ ప్రజలు వెల్లడించారు.

## ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ నిర్మూలనలో ప్రభుత్వాలు విఫలం

**మార్చి 7న ఏఐవైఎఫ్ డివై రాష్ట్ర ప్లీనం**

**ఏఐవైఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్**






**గిర్నీబాయి రన్ న్యూస్** ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ నిర్మాణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయినాయి అని ఏఐవైఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. వరంగల్ జిల్లా గిర్నీబాయి లో జరిగిన ఏఐవైఎఫ్ టి వై రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 13 సంవత్సరాలు అవుతున్న ఉద్యోగాల భర్తీ చేయలేని బిజెపి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి రంగాలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను విచ్ఛిన్నం చేసి ప్రైవేటు కార్పొరేషన్ శక్తులకు అంటగట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కనుమరుగు అయ్యే విధంగా బిజెపి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం పేరుతో పది సంవత్సరాలు తెలంగాణను పాలించిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య మీద కట్టుబడి ఉన్నామని జాబు క్యాలెండర్ అమలు చేస్తామని ప్రకటించి ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ నిర్మూలన కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా ఆయా వార్షిక బడ్జెట్లలో తగిన నిధులు కూడా కేటాయించలేక పోయిందని అన్నారు. ఉద్యోగ,ఉపాధి నిరుద్యోగ భృతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలను తప్పుడు పరిపాలన ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మార్చి 7న ఏఐవైఎఫ్ డివై రాష్ట్ర ప్లీనం ఓంకార్ భవన్ హైదరాబాదులో జరుపుతున్నట్లు ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ ఉపాధి తదితర యోజన రంగాల మీద తగిన భవిష్యత్తు కర్తవ్యాల అమలు కోసం ఈ రాష్ట్ర ప్లీనం శ్రీశీ తగిన కార్యక్రమాల రూపకల్పన ఉంటుందని కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరినారు. ఏఐవైఎఫ్ డివై రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కర్ర హాసిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, సహాయ కార్యదర్శి నీల రవీందర్, కోశాధికారి డి మధుసూదన్, కమిటీ సభ్యులు వీరమల్లు కిరణ్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాం పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

**పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే**

**లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి**



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పరకాల పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు,బుధవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 5వ వార్డు పరిధిలోని ఏసిపి కార్యాలయం వెనుక భాగాన నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఏఐసీసీ సెక్రటరీ రాష్ట్ర పరిశీలకులు మాజీ ఎంపీ పి విశ్వనాథ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.5 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పంచగిరి మాధవి శ్యాంప్రసాద్ గెలుపునకు ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి పంచగిరి మాధవి శ్యాంప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అభివృద్ధి మూసుకులో దోచుకు తిన్నారన్నారు పట్టణ కేంద్రంలో ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రైనేజ్ వ్యవస్థ,రోడ్లు ఎలక్ట్రిసిటీ మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు

## ప్రజలకు అండగా ఉండే సిపిఎం ను గెలిపించండి.

**మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి.**

**చింతలపూడి శ్రావణి గెలుపు కోసం విస్తృతంగా ఇంటింటి ప్రచారం.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 4 రన్ న్యూస్** సుజాతనగర్:2026 ఫిబ్రవరి 4: బుధవారం; నిరంతరం ప్రజలకు అండగా ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు, బుధవారం నాడు 21 వ వార్డులో కాంగ్రెస్ బలపరచిన సిపిఎం పార్టీ అభ్యర్థిని చింతలపూడి శ్రావణి గెలుపును కాంక్షిస్తూ సుందరయ్య నగర్ లో ఇంటింటి ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరఫున అమరజీవి కాసాని అయిలయ్య ఉద్యమ సహచరులు చింతలపూడి సత్యం, రామారావు గార్ల కుటుంబం నుంచి విద్యావంతురాలైన చింతలపూడి శ్రావణి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీలో ఉందన్నారు , సుజాతనగర్ ఉమ్మడి పంచాయితీలో 37 సంవత్సరాలు నీతి, నిజాయితీగా సుపరిపాలన అందించిన చరిత్ర సిపిఎం పార్టీకుందన్నారు, కొత్తగూడెం కార్పొరేషన్ మొదటి ఎన్నికల్లో సిపిఎం పార్టీని గెలిపించి పాలకవర్గంలో ప్రజల తరపున పోరాడే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ ప్రచారంలో అభ్యర్థిని చింతలపూడి శ్రావణి,సిపిఎం యాసా నరేష్మండల కార్యదర్శి వీర్ల రమేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా శివరామకృష్ణ కాట్రాల తిరుపతిరావు నల్లగొపు పుల్లయ్య ఉడుగుల శ్రీకాంత్ చింతలపూడి కృష్ణ చింతలపూడి సాయి సిరిగిరి మురళి బాలు భద్రమ్మ ఉగ్గం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## బహుజన రాజ్య స్థాపనతోనే పేదలకు అభివృద్ధి సాధ్యం



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 04-02-2026** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపన ద్వారానే సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం రావాలంటే అధికారంలోకి బహుజనులే రావాలని స్పష్టం చేశారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు మౌలిక వసతుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, నివాసం వంటి మౌలిక హక్కులు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, వీధి దీపాల సమస్యలు అనేక ప్రాంతాల్లో ఇంకా పరిష్కారం కాలేదన్నారు.బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఉచిత విద్య, నాణ్యమైన వైద్యం అందించి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటే ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 2026 సంవత్సరం ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ముసలమడుగు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్.




**బూర్గంపాడు ఫిబ్రవరి 4 రన్ న్యూస్ ప్రతినిధి.** ముసలమడుగు గ్రామపంచాయతీ చెరువు సింగారం గ్రామంలో 2026 సంవత్సరం ఉపాధి హామీ పనులు ప్రారంభం చేసిన ముసలిమడుగు సర్పంచ్ పూనెం సురేంద్ర మరియు ఉప సర్పంచ్ కుమారి అనంతరం ఈ అవకాశాన్ని కూలీలందరూ వినియోగించలి మరియు అందరూ డిమాండ్లు పెట్టుకొని రోజు ఉపాధి హామీ పనులకి వెళ్ళగలరని , మరియు ఏ ప్రమాదాలు జారకుండా జాగ్రత్తలు పాటించగలరని సూచించారు.వాటితో పాటు మెడికల్ కిడ్స్ , మంచినీరు సదుపాయం, టెంట్ ఏర్పాటు చేయగలరని సంబంధించిన ఉపాధి హామీ అధికారులకు సూచించడం జరిగింది.

## నిర్దేశిత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పరిశీలన....**





**వరంగల్ జిల్లా రన్ న్యూస్** నిర్దేశిత గడువులో ఫ్లోరింగ్, హార్టికల్చర్ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతినీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ భద్రకాళి బండ్ డి, ఇ జోన్ లలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రెండు రోజుల్లో అట్టి పనులను పూర్తి చేయాలని, ఫ్లోరింగ్, హార్టికల్చర్ సంబంధిత పనులను త్వరితంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భద్రకాళి బండ్ను పరిశీలించిన కమిషనర్ వివిధ జోన్లలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రకాళి బండ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సుచీర్ ఇండియా ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు బల్దియా ఈ ఈ లు రవికుమార్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నిస్తే సీపీఐ నాయకులపై పోలీసులు దాడి చేస్తారా..

**నంద్యాల రన్ న్యూస్** డోన్ ఫిబ్రవరి 04 జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందా, అక్రమ మద్యం, మట్కా, పేకాట, గంజాయి లను అరికట్టడంలో పోలీసులు విఫలం...!!రౌడీయిజం, గుండాయిజం, చేసే వారిపై పోలీసుల ప్రతాపం చూపించాలి..!! సీపీఐ నాయకులను కొట్టిన డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎస్సై నరేంద్ర, కానిస్టేబుల్ నాగరాజు, సీతారాములను సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి సీపీఐ నంద్యాల జిల్లా సమితి పిలుపు మేరకు అవినీతిని ప్రశ్నించిన డోన్ సీపీఐ నాయకులను అకారణంగా కొట్టిన డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎస్సై నరేంద్ర, కానిస్టేబుల్ నాగరాజు, సీతారాములను సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి పి.నాగరాజు అధ్యక్షతన బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు నిరసన నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సీపీఐ నాయకుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు పోలీస్ వ్యవస్థకే కళంకం తెచ్చే విధంగా ఉందని, డోన్ మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగిందని ప్రశ్నించిన డోన్ సీపీఐ మండల కార్యదర్శి నారాయణను, తిమ్మాపురం గ్రామశాఖ కార్యదర్శి సురేష్ ను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వారిని డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. డోన్ మండలం తిమ్మాపురంలో ఉపాధిహామీ పథకం లో అవినీతి జరిగిందని, అవినీతిపై సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పనులు జరిగే చోట పరిశీలించి సంబంధిత అధికారులకు గత వారం ఫిర్యాదు చేశారని, ఉపాధి అధికారులు పనులు జరిగే చోటు పరిశీలించి అవినీతి జరిగిందని తేల్చారు, అవినీతి చేసిన టిడిపి కార్యకర్త శీను ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి సురేష్ పై ఫిర్యాదు చేయడంతో రూరల్ సిఐ, యస్.ఐ ఉన్నప్పటికీ...పట్టణ సిఐ ఇంతియాజ్ భాష రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న సురేష్, నారాయణ ను పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కొట్టాడన్నారు. డోన్ లో సీపీఐ పార్టీ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా, ముఠాకక్షలకు వ్యతిరేకంగా, పోరాటాలు నిర్వహించి... పదుల సంఖ్యలో ప్రాణాలర్పించిన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందన్నారు. అలాంటి సీపీఐ నాయకులను అకారణంగా కొట్టడం సరికాదన్నారు, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించి నాయకులను కొట్టడం ఏమిటని ప్రశ్నించారు, నంద్యాల జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ బియ్యం దందా, మట్కా, పేకాట, అక్రమ మద్యం విచ్చలవిడిగా దొరుకుతుందని, గంజాయి మాదకద్రవ్యాలు సులువుగా దొరుకుతున్నాయని, రౌడీయిజం, గుండాయిజం, మహిళలపై దాడులు, అత్యాచారాలు, దొంగతనాలు చేసే వారిపై పోలీసులు ప్రతాపం చూపిస్తే బాగుంటుంది కానీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే, అవినీతి అక్రమాలను ప్రశ్నించే సీపీఐ నాయకుల పై పోలీసులే దాడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు వెంటనే జిల్లా ఎస్పీ గారు జరిగిన సంఘటనపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరారు. లేని యెడల డీజీపీకి ఫిర్యాదుతో పాటు, మానవ




హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. డోన్ పట్టణ సిఐ ఆగడాలు మితిమీరిపోయాన్నారు, అధికార పార్టీ అండదండలు చూసుకుని అకారణంగా ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ మీద అంత ప్రేమ ఉంటే అధికార పార్టీ నాయకుల దగ్గర ఉద్యోగాలు చేసుకోవాలని, ఇలా సీపీఐ నాయకులపై దాడి చేయడం సరైంది కాదన్నారు అకారణంగా దాడి చేసిన సిఐ, ఎస్సై కానిస్టేబుల్లపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, మధు, భాస్కర్, ఎల్లకృష్ణ, రైతు సంఘం నాయకులు రామచంద్రుడు, సీపీఐ నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, తిమ్మయ్య, బాలు, గోపి, పెంచలయ్య, ధనుంజయ, దేవరాజు, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు..

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం!

బాల్య వివాహాలు నిర్మలుద్దాం భవిష్యత్తుకు పునాదిద్దాం
విద్య ద్వారా చిన్నారి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్దాం
వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక



**కరీంనగర్ రన్ న్యూస్** కరీంనగర్ జిల్లా కేంద్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక బాల కార్మికుల నిర్మూలన కోసం బాల్యవివాల నిర్మూలన కోసం నిరంతరంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు బాల్య వివాహాలు నిర్మలుద్దాం భవిష్యత్తుకు పునాదిద్దాం విద్య ద్వారానే సమాజంలో చిన్నారి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు రేపు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు బాలల హక్కుల కోసం కృషి చేస్తున్న సంఘాలు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులు చిన్నారి పిల్లలచే ప్రచారం చేపియ్య వద్దని ఆయన కోరారు చిన్నారి విద్యార్థి చే ఎవరైనా ప్రచారం చేస్తే పూర్తి సమాచారంతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోతామని ఆయన తెలిపారు

## జోరుగా నాలుగో వార్డులో బిజెపి ప్రచారం

4వ వార్డు బిజెపి అభ్యర్థి పుల్ల స్వరూప ను గెలిపించండి



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** పరకాల మున్సిపాలిటీ పట్టణంలోని 4వ వార్డులో బిజెపి అభ్యర్థి పుల్ల స్వరూప జోరుగా ప్రచారం నిర్వహించారు.బుధవారం పట్టణంలోని 4వ వార్డు ఇంచార్జి ఎర్ర రామన్న ఆధ్వర్యంలో కౌన్సిలర్ అభ్యర్థి పుల్ల స్వరూపతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మున్సిపాలిటీఎన్నికలలో ఘనమైన మెజారిటీతో బీజేపీ అభ్యర్థులను గెలిపించి, ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్‌లను గెలిపించినట్లయితే, మున్సిపాలిటీని ప్రత్యేక పట్టణంగా ఏర్పాటు చేయడం బిజెపి యొక్క లక్ష్యమని వారు ఉన్నారు. గతంలో నాలుగో వార్డులో కౌన్సిలర్ గా దేవునూరి మేఘనాథ్ దంపతులు రెండుసార్లు గెలిచారు. వారు నాలుగో వార్డ్ కు ప్రత్యేకమైన అభివృద్ధి యొక్క ముద్ర వేశారు పరకాల నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పగడాల కాళీ ప్రసాద్ రావు నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజవర్గంపై బిజెపి జెండా ఎగురవేద్దామని శపథం చేశారు.అదేవిధంగా అభ్యర్థి పుల్ల స్వరూప మాట్లాడుతూ నాలుగో వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి సౌకర్యం,తదితర సమస్యలపై దృష్టి పెట్టి వార్డును ప్రత్యేక అభివృద్ధి చేస్తానని మీరు మీ అమూల్యమైన ఓటును బిజెపి గుర్తుపై ఓటేసి గెలిపించగలరని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పుల్ల రాజు,బోచ్చు సాంబమూర్తి రజిని కాంత్ చిరుత అభిరామ్ రాజ్ కుమార్ కుమార్ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తోకల శ్యామని



**రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి 4 (రన్ న్యూస్)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ నుండి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) తరఫున పోటీ చేస్తున్న తోకల శ్యామనిని గెలిపించుకుంటామని 6వ డివిజన్ ప్రజలు స్పష్టంగా తెలియజేశారు. ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన తోకల రమేష్ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తోకల రమేష్ భార్య శ్యామనిని గెలిపించుకోవాలన్న సంకల్పంతో ప్రజలు ఏకమవుతున్నారు. మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, రోడ్లు, త్రాగునీటి సమస్యలు వంటి స్థానిక సమస్యలపై పట్టు ఉన్న నాయకత్వం అవసరమని డివిజన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం 6వ డివిజన్లో తోకల శ్యామని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతును తెలిపారు. 6వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తోకల శ్యామనిని గెలిపించుకోవడమే తమ లక్ష్యమని డివిజన్ ప్రజలు వెల్లడించారు.

## ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి

చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు
నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు
సుజాతనగర్ ఎస్సై రమాదేవి



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 04-02-2026** సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగు డివిజన్లలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎమ్మార్వో, సుజాతనగర్ ఎస్సై రమాదేవి పాల్గొని ఎన్నికల నిబంధనలపై అభ్యర్థులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రచారానికి వాహనాలు, మైకులు వినియోగించాలంటే ˇమిషనర్, డీఎస్పీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పబ్లిక్ మీటింగులు, ర్యాలీలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి అవసరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చిచ్చుపెట్టే విధంగా పోస్టులు పెట్టిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్‌లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ముందు ప్రచారాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. 50 వేల రూపాయలకు మించి నగదు కలిగి ఉంటే సంబంధిత ఆధారాలు చూపించాల్సి ఉంటుందని, లేకపోతే నగదును సీజ్ చేస్తామని తెలిపారు. ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌కు వంద మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచారం లేదా పార్టీ గుర్తులు ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని పోలీసు అధికారులు ఆదేశించారు.

## నంద్యాల కేసీ కెనాల్‌కు ఘనంగా జలహారతి

ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా
ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల రన్ న్యూస్** నంద్యాల, ఫిబ్రవరి 04,2026 నంద్యాల ప్రాంత రైతాంగానికి వరప్రదాయిని అయిన కేసీ కెనాల్ (కర్నూలు-కడప) కాలువకు బుధవారం ఘనంగా 'జలహారతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ గారికి పోన్నాపురం కాలనీ వద్ద పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 19వ వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిరోజ్ గారు కాలువకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ గారు మాట్లాడుతూ నంద్యాల రైతాంగానికి సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించే కేసీ కెనాల్‌కు తగినంత నీరు విడుదల కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, సాగునీటి లభ్యత పెరగడం వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, బ్యాంకు తిమ్మయ్య, డైరెక్టర్లు మునియార్ ఖలీల్ , ఉప్పరి సురేష్ కుమార్ , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, బోయ రామకృష్ణ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , చలం బాబు , మిట్నాల రవి , వడ్డే జనార్ధన్, ఖాజా శంకర్, సుబ్బయ్య, జనార్ధన్ ,సాయి రామ్, బద్రి శెట్టి రవి, మాజీ ఎంపీటీసీ



జనార్ధన్ గౌడ్ ,కెసిపి పుల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, కోడూరు శీను, అడ్వకేట్ హరి, వార్డు సెక్రటరీ కాజా శంకర్, టిడిపి సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు, గొల్ల రమణ, వెంకటరమణ, నాగేశం, రైటర్ ప్రసాద్ ,యువ నాయకులు సుబ్బు, శ్రీలం శేఖర్ , బూత్ ఇంచార్జ్ దివాకర్, షేక్ మూర్తిజ, జనసేన యువ నాయకుడు ఆకాశ రెడ్డి, ధనుంజయ శర్మ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనారు


## నంద్యాలలో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ 2 కిలోమీటర్ల వాకథాన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల రన్ న్యూస్ నంద్యాల ఫిబ్రవరి 4** నంద్యాల ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) పురస్కరించుకుని నంద్యాల డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ మరియు ఒమేగా హాస్పిటల్స్ (కర్నూలు) సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో భారీ "2 ఖవీ వాకథాన్" నిర్వహించారు. క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా "యునైటెడ్ బై యూనిక్యూ స్టెప్స్ టూ బిల్డ్ కాన్సర్ అవేర్నెస్" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు విచ్చేసి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ వాకథాన్ శ్రీనివాస్ సెంటర్ నుండి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "నేటి కాలంలో క్యాన్సర్ అనేది ఒక భయంకరమైన వ్యాధిగా మారినప్పటికీ, సరైన అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలతో దీనిని జయించడం సాధ్యమే అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, మితిమీరిన ఒత్తిడి మరియు పొగాకు ఉత్పత్తుల వాడకం క్యాన్సర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. శరీరంలో కలిగే చిన్న మార్పులను గమనించి, ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చెయ్యవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ క్యాన్సర్ అంటే భయం మరియు అపోహలు ఉన్నాయి అని. వాటిని తొలగించి, ప్రజలను చైతన్యం చేయడంలో డాక్టర్ల పాత్ర అభినందనీయం అని ప్రశంసించారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు అని అన్నారు. డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ మరియు ఒమేగా హాస్పిటల్స్ కలిసి ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరం అని. ఈ వాకథాన్ ద్వారా నంద్యాల ప్రజల్లో క్యాన్సర్ పట్ల చైతన్యం వస్తుందని ఆశిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి. గురు ప్రసాద్ (బీడీస్), సెక్రటరీ డాక్టర్ కె. శ్రవణ్ కుమార్ (బీడీస్), జాయింట్ సెక్రటరీ డాక్టర్ బి. సంతోష్ (ఎండీస్), డైరెక్టర్ ఉప్పర సురేష్ కుమార్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్, చలం బాబు, బుగ్గ బోయ రామకృష్ణ లాల్ మరియు పలువురు వైద్యులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## 20వ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ ను గెలిపించాలి

పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో ముందుకు సాగాలి,



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్త పై ఉందని వార్డ్ ఇన్చార్జి రవి యాదవ్,సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజేశ్వరరావు తెలియజేశారు బుధవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు పది లక్షల ఆరోగ్యశ్రీ తో పాటు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తుందని తెలిపారు పట్టణ ప్రగతి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ ప్రాంతాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి రవి యాదవ్,సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజేశ్వరరావు మరియు వార్డ్ సభ్యులు ఆవాల జార్జిరెడ్డి రేండ్ల సంపత్ కొండపల్లి చందు సాదు సర్వేశం బొచ్చు శ్రీనివాస్ రఘువీరు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు



**కడప రన్ న్యూస్** కడప ఫిబ్రవరి 4:కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషసం ను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచడానికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేయాలని జిల్లా ఎస్.పి గారు ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు. స్టేషన్ పరిసరాలను భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలను గుర్తించాలని జిల్లా ఎస్.పి గారు ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు.

# బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు

"ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మా రాష్ట్ర ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. బంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియపై ఆమె సుప్రీంకోర్టు వేదికగా వాదనలు వినిపించారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె స్వయంగా ధర్మాసనం ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం.

బంగాల్‌నే టార్గెట్ చేశారు!

"బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు" అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.



**1.36 కోట్ల మందికి నోటీసులు**

మమత తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. "రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది. తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రజలకు సమయం లేదు. ఇది కోట్లాది మంది ఓటు హక్కును హరించే ప్రమాదం ఉంది" అని దివాన్ వాదించారు.

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై స్పందించింది. "ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. అర్హులైన, నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో కచ్చితంగా ఉండాలి. ఏ ఒక్క అమాయక పౌరుడి పేరు జాబితా నుంచి తొలగించకూడదు. బంగాలీ మాండలికం వల్ల ఓటర్ల స్పెల్లింగ్‌లో తేడాలు రావడం సహజం. దాన్ని సాకుగా చూపి ఓట్లు తొలగించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈసీ తీరుపై మమత మరిన్ని ఆరోపణలు చేశారు. "బతికున్న మనుషులను ఈసీ అధికారులు చనిపోయినట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ కోసం ఆధార్ కార్డును అనుమతించడం లేదు. ఇతర పత్రాలు అడుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు" అని ఆమె ధర్మాసనానికి తెలిపారు.

**ఈసీ ఎదురుదాడి**

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపిస్తూ, "ఎస్ఐఆర్ పర్యవేక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం తగినంత మంది అధికారులను ఇవ్వడం లేదు. ఎస్‌డీఎం స్థాయి అధికారులను కేవలం 80 మందినే ఇచ్చారు. ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలను, కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు" అన్నారు. దీనిని మమత ఖండించారు. ఈసీ అడిగినవన్నీ సమకూర్చామని బదులిచ్చారు. గతంలోనూ మమత బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రాసిన లేఖలో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ ప్రణాళికా రహితంగా ఉందని, దీనివల్ల భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రధాని మోదీకి జనరల్ నరవణే

# రాసిన పుస్తకం అందజేస్తా

మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకం వివాదం చెలరేగిన వేళ ప్రధాని నరేంద్ర మోదీకి స్వయంగా ఆ బుక్‌ను అందజేస్తానని వెల్లడించారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ. 2020లో భారత్-చైనా సరిహద్దు వివాదం సమయంలో ప్రధాని మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని మండిపడ్డారు. డోక్లాం ప్రతిష్టంభన బాధ్యతను అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణెపైకి నెట్టేశారని విమర్శించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్‌ను చేతిలో పట్టుకున్నారు. చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎంఎం నరవణె రాసిన బుక్‌ను ప్రధాని మోదీకి అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయన్నారు. "ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. దేశంలోని ప్రతి యువకుడు ఈ పుస్తకం ఉందని గమనించాలి. లద్దాఖ్‌లో ఏం జరిగిందో నరవణె పూర్తి వివరాలను ఈ బుక్‌లో రాశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన బుక్ భారత్‌లో ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ బుక్ విదేశాల్లో ప్రచురితమైంది." అని రాహుల్ స్పష్టం చేశారు.

"ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభకు వస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే మోదీకి సభకు వస్తే నేను నేరుగా వెళ్లి ఆయనకు నరవణె రాసిన పుస్తకాన్ని ఇస్తాను. తద్వారా ఆ పుస్తకాన్ని చదివి మోదీ నిజాలను తెలుసుకుంటారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె రాసిన బుక్ లద్దాఖ్‌లో జరిగిన ఘటనలను వివరిస్తుంది. దీనిని



ముఖ్యంగా దేశంలోని యువత చదవాలి. కైలాష్ రిడ్జ్ ప్రాంతంలో చైనా దళాలు, వారి ట్యాంకుల మోహరింపు గురించి ఈ బుక్‌లో నరవణె హైలెట్ చేశారు. "

చైనా ట్యాంకులు కైలాష్ రిడ్జ్ వద్దకు చేరుకున్నప్పుడు అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణె వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ తెలిపారు. అప్పుడు నరవణెకు రాజ్‌నాథ్ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. ఆ తర్వాత నరవణె విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను సంప్రదించారని, అప్పుడూ స్పష్టమైన స్పందన రాలేదన్నారు. ఆ తర్వాత రాజ్‌నాథ్ టాప్ (ప్రధాని మోదీని ఉద్దేశించి)ను అడుగుతానని చెప్పారని ఆరోపించారు. చైనా బలగాలు భారత భూభాగంలోకి ప్రవేశించినప్పటికీ, స్పష్టమైన అనుమతి లేని పక్షంలో భారత బలగాలు కాల్పులు జరపకూడదనేది ఆ సమయంలో టాప్ నుంచి అందిన స్టాండింగ్ ఆర్డర్ అని రాహుల్ ఆరోపించారు. "చైనా బలగాలు భారత భూభాగంలోకి వచ్చినా, తమ అనుమతి లేకుండా వారిపై కాల్పులు జరపకూడదని 'టాప్' స్టాండింగ్ ఆర్డర్. అయితే అప్పటి సైన్యాధిపతి నరవణె భారత భూభాగంలోకి వచ్చిన చైనా ట్యాంకులపై కాల్పులు జరపాలనుకున్నారు. అయితే మోదీ మీకు ఏది సరైనదని అనిపిస్తే అది చేయండన్నట్లు సందేశం ఇచ్చారు. అందుకే ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె తన పుస్తకంలో తాను ఒంటరినయ్యాని రాసుకొచ్చారు. అంటే మోదీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేదని అర్థం. ప్రధాని మోదీ ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి. లద్దాఖ్ ప్రతిష్టంభన సమయంలో తన పాత్రను దేశ ప్రజలకు వివరించాలి. దేశానికి జాతీయ భద్రత విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం." అని రాహుల్ పేర్కొన్నారు.

**రాహుల్ వర్సెస్ కేంద్ర మంత్రి**

మరోవైపు, పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. పార్లమెంట్‌లోని మకర్ ద్వార్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీల పక్క నుంచి వెళ్తున్న రవ్‌నీత్ సింగ్ బిట్టును రాహుల్ గాంధీ 'ద్రోహి' అని సంబోధించారు. 2024లో రవ్‌నీత్ బిట్టు కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరడంతో రాహుల్ ఆయన్ను ద్రోహిగా అభివర్ణించారు. 'ఇదిగో ఒక ద్రోహి పక్కన నడుస్తున్నాడు. ఆయన ముఖం చూడండి.' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే బిట్టుతో కరచాలనం చేయడానికి ముందుకొచ్చారు. 'మీరు చింతించకండి. కాంగ్రెస్‌లోకి తిరిగివస్తారు' అని బిట్టుతో రాహుల్ అన్నారు. అయితే రాహుల్ కరచాలనం చేయడానికి ముందుకు రాగా కేంద్ర మంత్రి రవ్‌నీత్ నిరాకరించారు. ఈ క్రమంలో రాహుల్‌పై విరుచుకుపడ్డారు. దేశానికి శత్రువుగా రాహుల్‌ను అభివర్ణించారు. నిరసనలు తెలుపుతున్న ఎంపీలు యుద్ధంలో గెలిచినట్లుగా కూర్చున్నారని ఎద్దేవా చేశారు.

# వాణిజ్య ఒప్పందం జరిగి 36 గంటలు దాటింది

పార్లమెంట్ సమావేశాల వేళ భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అంశం రాజకీయ దుమారం రేపుతోంది. రెండు సభలను కుదిపేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించి 36 గంటలు దాటినా, ఇప్పటి వరకు డీల్‌పై పూర్తి వివరాలతో కూడిన సంయుక్త ప్రకటన వెలువడలేదని పేర్కొంది. వాణిజ్య ఒప్పందం గురించి స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ పలు ప్రశ్నలను సంధించింది."భారత ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇండియా- యూఎస్ వాణిజ్య ఒప్పందం కుదిరిందని, ఇది తక్షణమే అమల్లోకి వస్తోందని ట్రంప్ ప్రకటించి 36 గంటలు అవుతోంది. అమెరికా ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై టారిఫ్‌లను భారత్ తగ్గించిందని తెలుస్తోంది. అయితే ఈ డీల్‌పై ఇంకా ఎటువంటి స్పష్టత లేదు. కనీసం ఉమ్మడి ప్రకటన కూడా లేదు. "అని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మరోవైపు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డీల్‌పై కేంద్రానికి పలు ప్రశ్నలను సంధించారు. ఈ ఒప్పందం గురించి వాషింగ్టన్ పేర్కొన్న అంకెలు సరిపోలడం లేదని, ఈ డీల్ పరిధి, పర్యవసానాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మనీశ్ తివారీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

"ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్, వైట్‌హౌస్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌లోని లెక్కలు అస్సలు సరిపోలడం లేదు. 500 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగిందని వైట్ హౌస్, ట్రంప్ పోస్ట్ చేశారు. ఆ అంకె ఎక్కడి నుంచి వచ్చింది? 2024లో అమెరికాకు భారత్ చేసిన ఎగుమతులు 79.44 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి భారత్‌కు దిగుమతులు 38.99 బిలియన్ డాలర్లు. ప్రస్తుత ఎగుమతి-దిగుమతి డేటా ఇటువంటి అంచనాలకు అనుగుణంగా లేదు. యూఎస్ నుంచి ఎక్కువ దిగుమతులను చేసుకోవడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందా? లేదా? అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. సుమారు 39 బిలియన్ డాలర్ల నుంచి దిగుమతులు 500 బిలియన్ డాలర్లకు చేరడం అనేది చాలా పెద్ద ప్రయాణం. 2025 ఏప్రిల్-డిసెంబర్ మధ్య భారత్ మొత్తం దిగుమతులు 730.84 బిలియన్ డాలర్లు. అంటే మన దిగుమతులలో ముప్పావు వంతును (75 శాతం) ఒకే దేశం (అమెరికా) నుంచి తెచ్చుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందా? ఈ విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని మనీశ్ తివారీ పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య కుదిరిన ఒప్పందంపై కాంగ్రెస్ సహా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ డీల్ వల్ల దేశంలోని రైతులు, పాడి, దేశీయ పరిశ్రమలపై పడే ప్రభావం గురించి ప్రశ్నించాయి. దేశంలోని రైతులు, పాడి పరిశ్రమకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. భారత ఎగుమతులపై 25 శాతం నుంచి 18 శాతానికి సుంకాలు తగ్గింపుపై స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అమెరికాకు చెందిన కొన్ని వస్తువులపై భారత్ సుంకాలు సున్నాకి తగ్గించిందని ట్రంప్ చేసిన ప్రకటనపైనా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తాజాగా భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వివరాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.

**ఆ రంగాలకు ప్రయోజనం : పీయూశ్**

ఈ ట్రేడ్ డీల్ గురించి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ కీలక విషయాలు పంచుకున్నారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాల ప్రయోజనాలకు ఎలాంటి రాజీ లేకుండా అమెరికాతో భారత్ అత్యుత్తమ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉందని, డీల్ పూర్తి స్వరూపంపై త్వరలోనే భారత్-అమెరికా సంయుక్త ప్రకటన చేస్తాయని తెలిపారు.

## ఓటుతో కాదుడ ప్రశ్నతో పాలన

సమాచార హక్కు చట్టం ప్రజల అసలు శక్తి



**వాజేడు, ఫిబ్రవరి 4 (రన్ న్యూస్):** ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు. ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించగలగడం, ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉండటమే నిజమైన ప్రజాస్వామ్యం. ఆ హక్కుకు చట్టబద్ధ రూపం ఇచ్చిన గొప్ప చట్టం సమాచార హక్కు చట్టం 2005. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లోని సమాచారం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అవినీతి, ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యం వంటి సమస్యలకు ప్రజలు ప్రశ్నలతో చెక్ పెట్టే అవకాశం ఏర్పడింది. సమాచార హక్కు చట్టం ఎప్పుడు వచ్చింది? సంవత్సరం: 2005 పార్లమెంటులో ఆమోదం: జూన్ 15, 2005 రాష్ట్రపతి ఆమోదం: జూన్ 15, 2005 అమలులోకి వచ్చిన తేదీ: అక్టోబర్ 12, 2005 ఈ రోజునుంచి దేశంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వ సమాచారాన్ని అడిగే చట్టబద్ధ హక్కు లభించింది. ఈ చట్టం వెనుక పోరాట చరిత్ర ఈ చట్టం ఒక్కరోజులో రూపుదిద్దుకోలేదు. 1990లలో రాజస్థాన్ రాష్ట్రంలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన అనే ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. పేద కూలీలు అడిగిన ప్రశ్న: "మా పని కూలీ డబ్బులు ఎవరు తీసుకున్నారు?" ప్రభుత్వ రికార్డులు చూపించాలని వారు డిమాండ్ చేయడంతో "సమాచారం ప్రజలది" అనే ఉద్యమం బలపడింది. ఆ పోరాటాల ఫలితంగానే దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టం ఎవరు తీసుకొచ్చారు? ఇది ఒక వ్యక్తి చేసిన పని కాదు. ప్రజా ఉద్యమాలు, సామాజిక కార్యకర్తలు, పౌర హక్కుల సంఘాల పోరాటాలే ఈ చట్టానికి పునాది.కేంద్ర స్థాయిలో యూపీఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టంగా తీసుకొచ్చింది. అప్పటి ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్. సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి? ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సమాచారాన్ని ఏ భారత పౌరుడైనా అడిగే హక్కు కలిగి ఉంటాడు. సమాచార హక్కు పరిధిలోకి వచ్చే సంస్థలు: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా, మండల, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థలు అన్నీ. ఈ చట్టం ఎందుకు అవసరమైంది? 2005కి ముందు ప్రభుత్వ కార్యాలయాల్లో: ఫైళ్ళు దాచడం పనులు ఎందుకు ఆగాయో చెప్పకపోవడం అవినీతి పెరగడం "ఇది మా పని కాదు" అంటూ తప్పించుకోవడం ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉండేవి. ప్రజలు ప్రశ్నించే హక్కు లేకపోవడంతో పాలనలో బాధ్యత తగ్గిపోయింది. అందుకే ఈ చట్టం ద్వారా: పారదర్శకత, బాధ్యత, అవినీతి నియంత్రణ లక్ష్యంగా పెట్టారు. సమాచార హక్కు దరఖాస్తు ఎవరు వేయొచ్చు? ఏ భారత పౌరుడైనా వేయొచ్చు వయస్సు, చదువు అవసరం లేదు పేదధనిక తేడా లేదు ఏ సమాచారాన్ని అడగొచ్చు? ఉదాహరణలు: గ్రామ పంచాయతీకి వచ్చిన నిధుల వివరాలు రోడ్డు పనుల అంచనా, బిల్లులు లబ్ధిదారుల జాబితా ఉద్యోగ నియామక వివరాలు పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఖర్చులు పెన్షన్ ఫైలు ఎందుకు పెండింగ్‌లో ఉంది? ఇంటి పట్టా ఎందుకు ఇవ్వలేదు? ప్రజా ధనం, ప్రజా పని, ప్రజల హక్కులకు సంబంధించిన సమాచారం అంతా అడగవచ్చు. ఎక్కడికి దరఖాస్తు చేయాలి? సంబంధిత కార్యాలయంలో ఉన్న ప్రజా సమాచార అధికారికు దరఖాస్తు ఇవ్వాలి. ఉదాహరణ: గ్రామ పంచాయత్ణీ పంచాయతీ కార్యదర్శి మండలంణ్ణ మండల రెవెన్యూ కార్యాలయం జిల్లాణ్ణ కలెక్టరేట్ విద్యణ్ణ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఫీజు ఎంత? సాధారణంగా రూ.10 మాత్రమే బీపీఎల్ వారికి ఫీజు లేదు చాలా తక్కువ ఖర్చుతో ప్రభుత్వ వ్యవస్థ నుంచి కీలక సమాచారం పొందవచ్చు.ే వార్త రచయిత: జనగాం ప్రసాద్ రావు (పూసూరు, వాజేడు మండలం) సమాచార హక్కు వికాస సమితి (మండల కార్యదర్శి) సెల్: 76720 82695

## రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ జిల్లాలోని పలు విద్యా సంస్థల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



**రాయపర్తి రన్ న్యూస్** రాయపర్తి మండలంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, యాకుబ్‌పురా గ్రామంలోని తెలంగాణ గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మూడుచెక్కలపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలల్లో రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక న్యాయం అనేది కేవలం చట్టాల పరంగా మాత్రమే కాకుండా, రోజువారీ జీవితంలో ఆచరించాల్సిన విలువగా మారాలని వక్తలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే సమానత్వ భావన, పరస్పర గౌరవం, సహకారం వంటి విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సామాజిక న్యాయంపై ఉపన్యాసాలు, ప్రతిజ్ఞ కార్యక్రమం, నిర్వహించి విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో సహా సమాజంలోని అన్ని వర్గాలు సమానమేనని, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమని వివరించారు.

## నర్సరీ లను పరిశీలించిన జిల్లా ప్లాంటేషన్ అధికారి..



**రన్ న్యూస్ :వికారాబాద్ 04.** దౌల్తాబాద్ :జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న వన నర్సరీ లను బుధవారం నాడు జిల్లా ప్లాంటేషన్ సూపర్ వైజర్ వెంకటేశం క్లస్టర్ సూపర్ వైజర్- రాజయ్య లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెట్లను పెంచండి పర్యావరణన్ని కాపాడండి. అనే నినాదంతో ముందుకెళ్తూన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి, అలాగే మండల ఏపీఓ అంజలయ్య ఈసీ కృష్ణ హరి,పంచాయతీ సెక్రటరీ గోపాల్, మాట్లాడుతూ నర్సరీ లో తొందరగా బ్యాగ్ ఫిల్లింగ్ చేసే విత్తనాలు నాటాలని అన్నారు. మొక్కలను జూన్ నెల వరకు మొక్కలు సిద్ధంగా ఉండాలనే సూచించారు. ఈ మేరకు 4 రకాలు టెకోమా, గుల్మోహర్,బాంబో,మునగ, ఖచ్చితంగా పెంచాలని అన్నారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.